# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

సోమవారం | 14 | ఏప్రిల్ | 2025 | పేజీలు: 4


## రక్తదానంతో ప్రాణదాతలు కండి



అడిషనల్ ఎస్పీ చిత్తరంజన్ దాస్, యువకులును అభినందించిన, ప్రోత్సహించిన అధికారి

3

# ఏజెన్సీ ప్రాంతాల్లో ఇటుక బట్టీల దందా



అడవికి ఆనుకొని ఉన్న గిరిజన ప్రాంతాల్లో అక్రమ దందా

అనుమతులు లేకుండా బహి రంగ వ్యాపారం

ఏజెన్సీ చట్టాలకు తూట్లు

వెదజల్లుతున్న కాలుష్యం

గిరిజనుల ప్రాణాలతో చెలగాటం

హైకోర్టు ఆదేశించినా పట్టించు కోని అధికారులు

జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పిఓలకు హైకోర్టు నోటీసులు

2

## రౌడీయిజాన్ని ఉక్కుపాదంతో అణిచివేస్తాం



జిల్లాలో రౌడీయిజానికి స్థానం లేదు

చాకుతో బైక్‌పై ప్రదర్శనలు చేసిన షేక్ సలీం @ కైంచిసలీం అరెస్ట్

చాకులు నోట్లో పెట్టుకుని ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి, డబ్బులు వసూలు చేసిన కైంచి సలీం అరెస్ట్

రౌడీలు ప్రవర్తనలు మార్చుకోక పోతే కఠిన చర్యలు తప్పవు

అదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి

2

ఆదిలాబాద్‌లో అంబేద్కర్ విగ్రహాన్ని

## శుద్ధి చేసిన ఎంపి, ఎమ్మెల్యే

2



# రౌడీయిజాన్ని ఉక్కు పాదంతో అణిచివేస్తాం



**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 13, (ప్రజా జ్యోతి)** జిల్లాలో రౌడీయిజానికి తావు లేదని, రౌడీలు రౌడీయిజం ని ర్వహిస్తే కఠిన చర్యలు తీసు కుంటామని, రౌడీయిజాన్నీ ఉ క్కు పాదంతో అణిచివేస్తామని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవ న్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్ నందు షేక్ సలీం ఏ క్రైంచి స లీం పై సోషల్ మీడియాలో బైక్ పై నోట్లో కత్తి పెట్టుకొని ప్రదర్శ నలు చేస్తూ వీడియోలు పోస్ట్ చేసిన కారణంగా కేసు నమో దు చేయబడిందని, నోట్లో కత్తు లు పెట్టుకొని ప్రజలను భయ భ్రాంతులకు గురి చేస్తూ, కత్తు లతో ప్రజల వద్దల డబ్బులు వసూలు వసూలు చేసిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటా మని ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి హెచ్చరించారు. ఈ రోజు ఆదిలాబాద్ రూరల్ పో లీస్ స్టేషన్ లో రౌడీయిజాన్ని ప్రదర్శించిన షేక్ సలీం ఏ క్రైంచి సలీం %హా/శీ% షేక్ సర్దార్ పై %జతీ.అశీ 103/25 బ/o 25(1హా)ాతీఎంాష్, ఠవష 308(5), 35 1(3) దీచీూ, ఠవష 67 శీట ×ు ఖష్% తో కేసు నమోదు చేయబ డిందని, అతని వద్దనుండి చా కు స్వాధీనం చేసుకొని అతని ని అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. ఇతనిపై ఇదివరకే ఏడు కేసులలో ముద్దాయిగా ఉన్న విషయాన్ని గుర్తు చేశా రు. ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ లో 2019 సంవ త్సరంలో హత్యా కేసు లో, 2025 సంవత్సరం రూరల్ పోలీస్ స్టేషన్ లో దొంగతనం కేసు, ఆమ్స్ యాక్టర్ లో కేసు లు నమోదు చేయబడి ఉన్నా యని తెలిపారు. రౌడీయిజం పై ఉక్కు పాదం మోపాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు రౌడీ లు సత్ప్రవర్తనతో మెలగాలని ఎలాంటి రౌడీయిజాన్ని నిర్వ హించకుండా ఉండాలని తెలి పారు. లేనియెడల కటకటాల పాలు కావలసిన అవసరం ఉం టుందని గుర్తు చేశారు.

# ఆదిలాబాద్‌లో అంబేద్కర్ విగ్రహాన్ని శుద్ధి చేసిన ఎంపి, ఎమ్మెల్యే

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 13, (ప్రజా జ్యోతి)** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్క ర్ యొక్క విగ్రహాన్ని శుద్ధి చేసు కునే కార్యక్రమంలో ఆదిలాబా ద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, స్థానిక శాసనసభ్యులు పాయల్ శంకర్, బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షులు బ్రహ్మానందం పాల్గొన్నారు. అదిలాబాద్ ని యోజకవర్గ భారతీయ జనతా పార్టీ నాయకులకు, కార్యకర్త లకు ఈ సందర్భంగా వారు శు భాకాంక్షలు తెలిపారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం నుంచి 25 వరకుఈ వారం రోజులు అనేకమైన కా ర్యక్రమాలు తీసుకోవడంలో భాగంగా ఆదివారం అంబేద్క ర్ విగ్రహాన్ని శుద్ధి చేసే కార్యక్ర మం చేపట్టినట్లు తెలిపారు. నే డు సోమవారం అంబేద్కర్ జ న్మదిన కార్యక్ర మాన్ని ఘనం గా నిర్వహించాలని చెప్పారు. పార్టీ ఆదేశం మేరకు ఈ రా జ్యాంగంలో అనేకమైన ప్రతి వర్గానికి ఇచ్చిన అంబేద్కర్ ని అవమానించిన వాళ్ళందరూ కూడా ఈ రోజు అంబేద్కర్ యొక్క చిత్రపటాలను, రా జ్యాంగాన్ని పట్టుకొని పాద యాత్రలు చేస్తున్నారని విమ ర్శించారు. రాజ్యాంగ పరిషత్ ఏర్పాటు చేసే సందర్భంలో కూ డా కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ ని వ్యతి రేకించడం జరిగిందని తె లిపారు. కాంగ్రెస్ పార్టీ అంబే ద్కర్ పై పోటీ పెట్టి నాడు ఉన్న నెహ్రూ మొదలు కొని ఎవరైతే ఇప్పటి వరకు కాంగ్రెస్ లో ఉ న్నారో అంబేద్కర్ కి వ్యతి రే కంగా ప్రచారం చేసి ఓడించి నటు వంటి ఘనత మీదని అ న్నారు. దీనిని ఈ దేశ ప్రజానీ కం మరిచిపోదని, ఇది కాంగ్రెస్ పార్టీ చేసిన నిర్వాకం అని విమ ర్శించారు. మీరు ప్రజానికానికి ఏమి చేయకున్నా, ఈ దేశానికి ఏమీ అందించకున్నా మీకు భా రత రత్నాలు ఇచ్చారని, ఇంత గొప్ప రాజ్యాంగాన్ని అందించి న అం బేద్కర్ ని కాదని మీరు ఎలా తీసుకున్నారని ప్రశ్నించా రు. అంబేద్కర్ కి భారతరత్న బిజెపి ప్రభుత్వం ఇచ్చిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో భారతీ య జనతా పార్టీ నాయకులు ఆకుల ప్రవీణ్, సుభాష్, లాలామున్న, జోగు రవి, వేదవ్యాస్, రాజేష్, సతీ ష్, ముకుందరావు తదితరు లున్నారు.

# ఏజెన్సీ ప్రాంతాల్లో ఇటుక బట్టీల దందా

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 13 ( ప్రజాజ్యోతి)** ఆదిలాబాద్ జిల్లాలోని పచ్చని అడవుల్లో ఇటుక దందా జోరు గా సాగుతోంది. చుట్టూ అడవు లు, చల్లని, స్వచ్ఛమైన వాతా వరణం, ఆహ్లాదానిచ్చే చల్లని గాలులు, అడవి జంతువుల అరుపులు, రకరకాల పక్షుల కూతల మధ్య నివాసాలు ఏ ర్పాటు చేసుకొని జీవిస్తున్న గిరి జనుల జీవితాల ను ఇటుక బట్టీలు ఛిద్రం చేస్తున్నాయి. ఏ జెన్సీ ప్రాంతాల్లోని గిరిజనుల అభివృద్ధి తోపాటు వారి సంక్షే మానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లు కోట్లాది రూపాయలు వెచ్చి స్తున్నాయి. గిరిజన గ్రామాల్లో గిరిజనులకు ఎలాంటి వ్యాధు లు సోకకుండా, ఇక్కట్లను ఎ దుర్కోకుండా అనేక వసతులు ఆసుపత్రులను సైతం ఏర్పాటు చేసి ప్రత్యేక వైద్య కార్యక్రమాల ను అందించే లక్ష్యంతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నా రు. గిరిజనుల సంరక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనే క ప్రయత్నా లు చేస్తుంటే కొంద రు వ్యాపారులు అడవులే ల క్ష్యంగా, గిరిజన గ్రామాలు, ఏజె న్సీ ప్రాంతాలే లక్ష్యంగా వాతా వరణాన్ని కలుషితం చేసే వి ధంగా వ్యాపారాలు చేస్తూ అ మాయక గిరిజనుల ఆరోగ్యా లను చెడ గొడు తున్నారు. ఏ జెన్సీ ప్రాంతాల్లో అనుమతు లు లేకుండా గిరిజనులకు ఎ లాంటి హానీ కలిగించే, నష్టం వాటిల్లే వ్యాపార సంస్థలు తెరి చి వ్యాపారం చేయరాదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అలాంటి చట్టాలు రూపొందించి అమలు చేస్తున్నాయి. ఏజెన్సీ ప్రాంతా ల్లో అధిక శాతం గిరిజనులకే అవకాశం ఇస్తూ వారిని ఆర్థికం గా అభివృద్ధి చెందడం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు తీసుకువస్తుంది. అయితే కొంద రు గిరిజనేతర బడా వ్యాపారు లు ఏజెన్సీ ప్రాంతాలు లక్ష్యం గా ఏజెన్సీ నిబంధనలకు విరు ద్ధంగా ఇటుక బట్టీలను ఏర్పా టు చేస్తూ గిరిజనుల ఆరోగ్యా లతో చెలగాట మాడు తున్నా రు. వ్యాపారమే ధ్యేయంగా త క్కువ కాలంలో ఎక్కువ సంపా దనే లక్ష్యంగా ఏజెన్సీ గ్రామాల ను ఎంచుకొని ఇటుక బట్టీల దందా ఈ మధ్యకాలంలో జో రుగా సాగుతోంది. అటవీ ప్రాం తాల్లో ఉన్న ఏజెన్సీ గ్రామాల లో ఇటుక బట్టీలు ఏర్పాటు చే సి వ్యాపారం చేయడానికి ముందుగా అటవీశాఖ, రెవె న్యూ, భూగర్భ గనుల, అగ్ని మాపక, గిరిజన చట్టాలకు లోబడి తదితర శాఖల అధి కారుల అనుమతులు తీసుకో వాల్సి ఉంటుంది. ఏజెన్సీ ప్రాం తాల్లో అటువంటి వ్యాపా రాల కు ఏజెన్సీ చట్టాల ప్రకారం స్థా నిక అధికారులకు అనుమతు లు ఇచ్చే అధికారం కూడా లే దు. కొందరు వ్యాపారులు ప్రభు త్వ, ఏజెన్సీ నిబంధనలను పూర్తిగా తుంగలో తొక్కి విచ్చ ల విడిగా ఏజెన్సీ ప్రాంతాలలో ఇటుక బట్టీలను ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున అక్రమ దందా కు ఎగబడుతున్నారు. అడవుల్లో లభించే వనరులను గుట్టు చ ప్పుడు కాకుండా అటవీశాఖ అధికారులు, ఇతర సంబంధిత శాఖల అధికారుల తో మిలాక త్ అయి విచ్చలవిడిగా నిబం ధనలకు విరుద్ధంగా ఇటుక బట్టీలను ఏర్పాటు చేస్తున్నా రు. ఏజెన్సీ ప్రాంతాల్లో అమా యక గిరిజనులకు డబ్బులు ఎరచూపుతూ అతి తక్కువ కూలీ చెల్లిస్తూ ఉపాధి ఆశ చూ పుతూ వారి వనరులను దోచు కుంటూ కోట్లాది రూపాయలు వెనకేసుకుంటున్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో ఇటుక బట్టీలు ఏ ర్పాటు చేయడం కోసం ముం దుగా గిరిజనులే గిరిజ నాభి వృద్ధి శాఖకు దరఖాస్తు చేయా ల్సి ఉంటుంది. గిరిజన సంక్షేమ శాఖ అనుమతుల మేరకు, గిరిజన చట్టాల ప్రకారం గిరి జన ప్రాంతాల్లో ఇటుక బట్టీలు ఏర్పాటు చేసుకొని అందులో స్థానిక గిరిజనులకు ఉపాధి అ వకాశాలు చూపే విధంగా ఇ టుక బట్టీలు ఏర్పాటు చే యా ల్సి ఉంటుంది. అటువంటి నిబంధనలు ఏమాత్రం పట్టిం చు కోకుండా సుదూర ప్రాంతా ల నుంచి అటవీ ప్రాంతాల్లోని ఏజెన్సీ గ్రామాలలో బడా వ్యా పారులు తిష్ట వేసి గిరిజనుల ను మచ్చిగా చేసుకొని ఏజెన్సీ ప్రాంతాలలో విచ్చలవిడిగా ఇ టుక బట్టీలను ఏర్పాటుచేస్తూ వ్యాపారం కొన సాగిస్తున్నారు. సంబంధిత అధికారులు, కంచె చేను మేసే అన్న చందంలా వ్య వహరించ డం వల్ల గిరిజనుల అభివృద్ధి ఏమోగానీ కనీసం ఏ జెన్సీ భూములకు, చట్టాలకు రక్షణ కూడా ఒక ప్రశ్నార్థకంగా మారుతుంది. ముఖ్యంగా టైగ ర్ జోన్ అటవీ ప్రాంతంలోని అ నేక ఏజెన్సీ ప్రాంతాల్లో అభివృ ద్ధి కార్యక్రమాలు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేప డుతున్నాయి. అడవుల్లో అడ వి జంతువుల తో పాటు చెట్ల ను కాపాడడం కోసం, గిరిజను ల కు ఉపాధి కల్పించేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నా యి. అయినప్పటికీ సంబంధి త అధికారుల నిర్లక్ష్యం, అవినీ తి, అక్రమాల వల్ల ఏజెన్సీలో రక్షణ కరువవుతోంది. అటవీ ప్రాంతాల్లోని ఏజెన్సీ గ్రామాల లో నివసించే గిరిజనుల ప్రాణా లకు కూడా రక్షణ లేకుండా పో తోంది. అడవి ప్రాంతాల్లోని ఏ జెన్సీ గ్రామాలలో అమాయక గిరిజనులు అనేక వ్యాధులతో సతమతమవుతున్న ఈ తరు ణంలో బడా వ్యాపారులు ఇ టుక బట్టీలు ఏర్పాటు చేసి వ్యాపారం చేయడం వల్ల ఆ ప్రాంతంలో వాతావరణం పూర్తి గా కలుషితంగా మారి గిరిజ నుల జీవితాలు ప్రశ్నార్థకంగా మారుతున్నాయి. సరైన పౌష్టి కాహారం లభించక అనేక ఆర్థిక ఇబ్బందులతో సతమత మవు తున్న గిరిజనులు అటవీ ప్రాం తాల్లోని అడవుల్లో లభించే వ నరులతో పొట్ట గడుపుకుంటూ చిరు వ్యవసాయం చేసుకుం టూ నాటు వైద్యంతో సరిపెట్టు కుంటూ కాలం వెళ్లదీస్తున్న ఆ గిరిజనులకు ఇటుక బట్టీలు ఒ క శాపంగా మారుతున్నాయి. సరియైన వసతులు లేక, కనీ సం సరైన రోడ్డు సౌకర్యం లేక కలుషిత నీరుతో సతమతమ వుతున్న గిరిజనులు ఇటుక బట్టీల వల్ల మరిన్ని ఇబ్బందు లను ఎదుర్కొంటున్నారు. ఇ ప్పటికే అడవిలోని ఇసుకను, కలపను, మట్టిని తరలించుకు పోతున్నా పట్టించు కోలేక పో తున్న అధికారులు ఏజెన్సీ అటవీ ప్రాంతాల్లో ఈ అక్రమం గా వెళుస్తున్న ఇటుక బట్టీలను నిర్మూలించలేకపోతున్నారు. ఈ ఇటుక బట్టీలు అధికారుల జేబులు నింపు తున్నట్లు ఆరో పణలు ఉన్నాయి. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో ఎలాంటి గి రిజన చట్టాల వ్యతిరేక కార్యక లాపాలు చేపట్ట కూడదు. ఆ ఏజెన్సీలోని గిరిజనుల వనరు లను గిరిజనేతరులు ఏమాత్రం తాకవద్దు. కేవలం ఏజెన్సీ చ ట్టాలను కాపాడుతూ గిరిజ నుల అభివృద్ధికి సంబంధించి న కార్యక్రమాలు మాత్రమే చేప ట్టాల్సి ఉంటుంది. అయితే సం బంధిత అధికారులు వ్యవహా రిస్తున్న తీరువల్ల ఏజెన్సీ ప్రాం తంలో అనేక ఏజెన్సీ చట్టాల వ్యతిరేక కార్య కలాపాలు కొన సాగడం, ఏజెన్సీ



చట్టాల రక్షణ ఒక ప్రశ్నార్థకం గానే మిగిలి పో తుంది. గిరిజన గ్రామాలకు అ డవుల గుండా జరిగే రోడ్ల ని ర్మాణాలను అటవీ శాఖ అధి కారులు పూర్తిగా అడ్డు కుంటు న్నారు. అడవుల్లో అనేక మం ది గిరిజనులు ఏళ్ల కాలం నుం చి నివాసాలు ఏర్పాటు చేసుకొ ని నివ శిస్తున్నారు. కనీసం వా రి నివాస ప్రాంతాలకు కూడా రోడ్డు సౌకర్యాన్ని కల్పించ కుం డా అడ్డు కుంటున్నారు. కనీస రోడ్డు సౌకర్యం లేక అనేకమం ది ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజన గ్రామాల ప్రజలు అనేక ఇబ్బం దులు ఎదుర్కొంటున్న తరు ణంలో ఈ ఇటుక బట్టీల వల్ల వెలుస్తున్న కాలుష్యంతో మరి న్ని ఇబ్బందులు ఎదు ర్కొంటు న్నారు. ఈ ఏజెన్సీ ప్రాంతాల నుండి కొందరు అక్రమార్కులు వనరులు సైతం దోచుకు పోతు న్నారు. మట్టి, ఇసుక, కలప పె ద్ద ఎత్తున తరలిస్తున్నా అధికా రులు చూసి చూడనట్లు వ్యవ హరిస్తున్నారు. అంతేకాదు ఈ మధ్యకాలంలో అటవీ ప్రాం తంలోని గిరిజన ఏజెన్సీ ప్రాం తాల్లో పెద్ద ఎత్తున ఇటుక బట్టీ లు వెలుస్తున్నాయి. అది ఎక్క డో మారుమూల ప్రాంతంలో అ నుకుంటే పొర పాటే. సాక్షాత్తు టైగర్ జోన్ రేంజి హెడ్ క్వార్టర్ లోనే ఈ ఇటుక బట్టీలు వెలుగ డం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ఇచ్చోడ మండలంలోని సిరి చె ల్మ ఏజెన్సీ కేంద్రంలో అనేక ఇ టుక బట్టీలు వెలుస్తున్నాయి. ఇవి పర్యా వరణానికి, గిరిజను ల ఆరోగ్యాలకు పెద్ద ముప్పు ను తెచ్చి పెడుతున్నాయి. ఏజె న్సీ ప్రాంతమైన సిరిచెల్మ చు ట్టు ప్రక్కల ప్రాంతాల్లో ఇటుక బట్టీలను ఏర్పాటు చేసుకొని పెద్ద ఎత్తున వ్యాపారం చేస్తు న్నారు. అంతేకాదు ఈ ఏజెన్సీ ప్రాంతంలో అనేక పచ్చని చెట్ల ను సైతం కొల్ల గొడుతున్నారు. అనేక చోట్ల ఏజెన్సీ ప్రాంతం లోని మైదానాలను బొందల గడ్డలుగా మారుస్తున్నారు. ఈ ఇటుక బట్టీల వల్ల పెద్ద ఎత్తున అడవిలో నివసించే జీవకోటికి పెను ప్రమాదం పొంచి ఉన్న ప్పటికీ ఆ ప్రాంతాల్లో నివసిస్తు న్న గిరిజనుల ఆరోగ్యాలకు కూ డా పెను ప్రమాదం పొంచి ఉం ది. గిరిజన సంక్షేమ శాఖ అధి కారులు అటువైపు దృష్టి సా రించలేక పోతున్నారు. ఇటుక బట్టీల తో వెలుస్తున్న కాలు ష్యం కు అనేకమంది గిరిజను లు అనారోగ్యాల పాలవుతు న్నారు. ఇటుక బట్టీల వల్ల ఏ జెన్సీ గిరిజన గ్రామాల్లో నీటి కొరత కూడా అధికమవుతుం ది. వేసవిలో అనేక మంది గిరి జనులు నీళ్ల కోసం మైల్ల దూ రం లో ఉన్న చెరువులు, కుం టల వైపు నీరును వెతుక్కుం టూ వెల్తారు. చెరువులను, కుంటలను అనుకొని ఈ ఇటు క బట్టీలను వ్యాపారులు ఏ ర్పాటు చేస్తున్నారు. బహి రం గంగా ఇటుక బట్టీలు ఏర్పాటు చేయడం వల్ల నీరు కూడా కలు షితం అవుతుంది. సంబంధిత శాఖల అధికారులు అటువైపు కన్నెత్తి చూడక పోవడం ఆశ్చ ర్యాన్ని కలిగిస్తోంది. రెవెన్యూ భూముల్లో, పట్టా భూముల్లో ఇ టుక బట్టీలు ఏర్పాటు చేసు కు న్నామని అంటూ నిర్వాహకు లు దాట వేస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో రెవెన్యూ భూము ల్లో కానీ అటవీ భూముల్లో కా ని నిబంధనలకు విరుద్ధంగా ఎ లాంటి నష్టం, హాని వాటిల్లే కా ర్యక్రమాలు చేపట్టకూడదనే నిబంధనను తుంగలో తొక్కు తున్నారు. ప్రభుత్వ ఆదేశాల ను సైతం బేకాతరు చేస్తున్నా రు. ఈ మధ్యకాలంలో పెద్ద ఎత్తున ఇటుక బట్టీలు వెలసి ఏజెన్సీ ప్రాంతాల ను చిన్నా భిన్నం చేస్తున్నారు. ఇటుక బట్టీల ముసుగులో పెద్ద ఎత్తు న వ్యాపారం చేస్తున్నారు. ము ఖ్యంగా ఏజెన్సీ ప్రాంతం కేంద్రం గా ఈ ఇటుక వ్యాపారం జోరు గా సాగుతోంది. ఇటీవల ఏజె న్సీ ప్రాంతంలో నివ శిస్తున్న అనేక మంది గిరిజను లు ప్ర భుత్వ పెద్దలను కలిసి రోడ్లు, నీటి, వైద్యం, విద్యా సంస్థలు మంజూరు చేపించుకుంటే వ్యాపారులు, అధికారులు నిబంధనలకు తూట్లు పొడు స్తున్నారు. ఏజెన్సీలో పెద్ద మొ త్తంలో ఇటుక బట్టీలు ఏర్పా టు చేస్తే ఎందుకు అడ్డు కోవ డం లేదనే ప్రశ్నలు ప్రతి ఒక్కరి లో ఉత్పన్న మవుతున్నాయి. ఇటుక బట్టీల వల్ల జేబులు నిండుతున్నాయని అందుకని గిరిజనుల ఆరోగ్యాన్ని పట్టిం చు కోవడంలేదని ఆరోపిస్తు న్నారు. ఇకనైనా గిరిజన సంక్షే మ శాఖకు చెందిన ప్రభుత్వ పెద్దలు స్పందించి ఈ ఏజెన్సీ ప్రాంతంలో విచ్చలవిడిగా వెళు స్తున్న ఇటు క బట్టీలను అరిక ట్టి, గిరిజనుల సంరక్షణకు పా టుపడాలని కోరుతున్నారు.

## అధికారుల కు హైకోర్టు నోటీసు లు

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం లోని ఏజెన్సీ గ్రామ మైన సిరిచెల్మ లో ఎలాంటి అ నుమతులు లేకుండా అక్రమం గా ఇటుకల బట్టి లు ఏర్పాటు చేశారని, ఏజెన్సీ చట్టాలకు వి రుద్ధంగా వీటిని ఏర్పాటు చేశా రని, వీటికి అధికారుల అండ దండలు ఉన్నాయని, వెంటనే వాటిని నిలిపి వేయాలని కొంద రు తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ను ఆశ్రయించారు. హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీం తో హైకోర్టు జిల్లా కలెక్టర్ తో పాటు ఐటిడిఏ ప్రాజెక్టు అధికా రి, ఆర్డీఓ, స్థానిక తహశీల్దార్ లకు నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది. సిరి చెల్మలో దాదా పు 6 ఇటుక బట్టీలు కొనసాగు తు న్నాయని, ఇవి పూర్తిగా ఏ జెన్సీ నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్నాయని, వీటిపై వివరణ ఇవ్వాలని హైకోర్టు కో రినట్లు తెలిసింది.



## శ్రీవేద భారతి పీఠం

# నూతన కమిటీ ఎన్నిక

### దామోదర రెడ్డి గౌరవ అధ్యక్షులు

### అధ్యక్షులు శ్యాంసుందర్ మందాని

**బాసర ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి)** నిర్మల్ జిల్లా బాసర మండలకేంద్రంలో శ్రీ వేద భారతి పీఠం ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు అందరూ కలిసి నూతన కమిటీని ఎన్నుకున్నారు.శ్రీ వేద భారతి పీఠం

దామోధర రెడ్డి గారు – గౌరవ అధ్యక్షులు.

1. శ్యామ్ సుంధర్ మాందానీ –అధ్యక్షులు.
2. శ్రీనివాస్ దిద్యాల

. ఉపాధ్యక్షులు.

3. డాక్టర్.ముష్కం రామకృష్ణా గౌడ్– సెక్రటరీ.
4. రాజేష్ బాబుబిజాయింట్ సెక్రెటరీ.
5. సుబాష్ ధరక్ .కోశాధికారి.
6. %ూాంజ%. రవి పాండే–సభ్యులు.7. గుజ్జుల్వార్ వెంకటేష్బిసభ్యులు.
8. గంటోల్ల సుధర్శన్బిసభ్యులు.
9. పోతిగంటి సతష్ రావుబిసభ్యులు.
10. దయ్యాల లక్ష్మణ్ రావుబిసభ్యులు.
11. నాగరాజుబిసభ్యులు.
12. శ్రీశైలం బిసభ్యులు.
13. దిలీప్ బిసభ్యులు.
14. సిరం సంజీవరెడ్డిబిసభ్యులు.
15. ఉమ్మాయి సంజీవరావుబిసభ్యులు.
16. బిద్దూర్ రమేష్బిసభ్యులు.
17. తుం దత్తుబిసభ్యులు. బాసరలో జరిగే దక్షిణ గంగా నిత్యహారతి ,వేద భారతి పీఠంలో జరిగే అందరికీ వేదం,పూజా కార్యక్రమాలు ఎప్పటికప్పుడు కమిటీ సభ్యుల ద్వారా బాసర ప్రింట్ మరియు ఎలక్ట్రాన్ మీడియా ప్రతినిధులకు తెలియచేయడం జరుగుతుందన్నారు.



# నిత్యవసర సరుకులు అందజేత

**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 13( ప్రజాజ్యోతి):** గోదావరిఖని వాస్తవ్యులు మీసాల శంకరయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు మీసాల సతీష్ కుమార్, కళ్యాణ్ కుమార్ లు ఈనెల 19న వారి పుట్టినరోజును పురస్కరించుకొని ముందస్తుగా తండ్రి జ్ఞాపకార్థంగా ఆదివారం సూపర్ బజార్ ఏరియాలో ఐదు నిరుపేద కుటుంబాలకు నెలకు సరిపడ నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం జంతు ప్రేమికుల వ్యవస్థాపక సంఘం అధ్యక్షులు గంధం బాపురావు, కోల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గంధం బాపురావు మాట్లాడుతూ మీసాల సతీష్ కుమార్, కళ్యాణ్ కుమార్ లు పుట్టినరోజును పురస్కరించుకుని నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం ఒక మంచి కార్యక్రమం అని అన్నారు. ప్రతి ఒక్కరు వారి పుట్టినరోజున నిరుపేదలకు నిత్యవసర సరుకులు అందించడం ద్వారా వారి కష్టాలు కొంత మేర తగ్గుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జంతు ప్రేమికుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గంధం బాబురావు, కోల శ్రీనివాస్, అడ్వకేట్ మోతే రాయలింగు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానంతో ప్రాణదాతలు కండి

### అడిషనల్ ఎస్పీ చిత్తరంజన్ దాస్, యువకులు ను అభినందించిన, ప్రోత్సహించిన అధికారి



**వాంకిడి ఏప్రిల్ 13, ( ప్రజా జ్యోతి )** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకీడి మండల కేంద్రంలోని సాటి మానవుల ప్రాణాలు కాపాడడానికి అవసరం ఉన్న రక్త దానం చేసి యువకులు ప్రాణదాతలుగా నిలవాలని కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అదనపు ఎస్పీ చిత్తరంజన్ దాస్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని ఆదివారం రోజు భారతీయ బౌద్ధ మహాసభ, అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో సిద్దార్థ యువజన సంఘం నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఆయన సేవా కార్యక్రమాల గురించి మాట్లాడారు. యువకులు సమాజసేవ కార్యక్రమం తో పాటు వ్యక్తిగత అభివృద్ధి కొరకు ఉన్నత శిఖరాలు అందుకోవడానికి బాగా చదువుకోవాలని, మంచి స్థితిలో నిల్చొని సమాజాభివృద్ధికి తన వంతు సహకరించాలని ఆయన అన్నారు. అప్పుడే ఒక మంచి సమాజం ఏర్పడుతుందని మంచిని ఆకాంక్షించే యువతర శాతం పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జన్మ దిన సందర్భంగా అంబేద్కర్ యూత్ ముందుకు వచ్చి నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించడం సంతోషకరంగా ఉందని ఇలాంటి సామాజిక సేవ కార్యక్రమాలకు తాను ఎప్పుడు అండదండగా ఉంటానని ఆయన అన్నారు. అంతకుముందు రక్తదాన శిబిరాన్ని ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఏఎస్పీకి భారతీయ బౌద్ధమహా సభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, మండల అధ్యక్షుడు జయరాం, అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి దుర్గం సునీల్ కుమార్, ఉపాధ్యక్షులు హంస రాజ్, సమాజ అధ్యక్షులు విలాస్ రాజేంద్రప్రసాద్, ఎస్ ఎస్ డి బాధ్యులు దుర్గం సందీప్, కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు దుర్గం ప్రశాంత్ లు పుష్పగుచ్ఛమిచ్చి సాధరంగా ఆహ్వానించారు. బుద్ధుడు, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసిన అనంతరం స్థానిక సీఐ సత్యనారాయణ, రక్తం నిధి డాక్టర్ అజ్మద్,సిబ్బంది, సంఘం నాయకులతో కలిసి ఆయన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం రక్తదానం చేస్తున్న యువకులందరితో మాట్లాడుతూ రక్తదానం చేయడానికి ఎప్పుడు సిద్ధంగా ఉండాలని ప్రోత్సచహించారు.. ఈ కార్యక్రమంలో అంబెద్కర్ సంఘం కార్యదర్శి ప్రతాప్, కోశాధికారి విజయ్, నాయకులు శ్యామ్ రావు దొండు జి దుర్గే,రోషన్, అరుణ్, దుర్గం చింటూ, శివాజీ, విట్టల్, బల్వంత్, తదితరులు పాల్గొన్నారు

### సేవ కార్యక్రమాలకు నిలయం బుద్ధ విహార్

సేవా కార్యక్రమాలకు వాంకిడి మండల కేంద్రంలోని జీతం బుద్ధ విహార్ నిలయంగా మారిందని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కల్ అన్నారు. సంఘసంస్కర్తలు సామాజికవేత్తలు అనేకమంది ని ఆదర్శంగా తీసుకొని వారి యొక్క జయంతి వర్ధంతిలను స్థానిక బుద్ధ విహార్లు నిర్వహించడం జరుగుతుందని, అదేవిధంగా మండల యువతకు క్రీడలపరంగా ప్రోత్సాహాన్ని ఇవ్వడంతో పాటు అనేక సామాజిక కార్యక్రమాల్లో ఇక్కడ యువత పాల్పంచు కుంటున్నది ఆయన అన్నారు.

### అధికారులకు ఘన సన్మానం

ఆదివారం వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో నిర్వహించిన రక్తదాన శిబిరానికి హాజరైన కుమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ చిత్తరంజన్ దాస్ (ఐపీఎస్) వాంకిడి మండల సిఐ సత్యనారాయణ, లతోపాటు హాజరైన రక్తనిధి డాక్టర్ అజ్మద్,సిబ్బందిని భారతీయ బౌద్ధమహసభ, అంబేద్కర్ యువజన సంఘం, సిద్ధార్థ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది.

### 22.మంది రక్త దానం

ఎండలు మండిపోతున్నా ఈ సమయంలో 22 మంది రక్త దానం చేసి నట్లు రక్త నిధి డాక్టర్ అజ్మద్,నిర్వాహకులు సిద్ధార్థ యూత్ నాయకులు తెలిపారు.మొద్దటి సారి నిర్వహించిన ఈ కార్యక్రమంలో 22 పాల్గొనాలని,ఇదే ఉత్సాహంతో ప్రతి సంవత్సరం రెండు సార్లు రక్తదానం శిబిరం నిర్వహించాలని దసరా సందర్భంగా ఒకసారి,14 ఏప్రిల్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మరో సారి నిర్వహించనించాలని నిర్ణయించినట్లు వారు తెలిపారు. ఈ కార్య క్రమంలో దుర్గం రంజిత్,పలువురు సిబ్బంది పాల్గొన్నారు.



## జైన్ చర్చిలో ఘనంగా

# మట్టల ఆదివారం పండుగ

**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 13( ప్రజాజ్యోతి):** రామకృష్ణాపూర్ పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలోని ఇండియా మిషన్ జైన్ చర్చి లో మట్టల ఆదివారాన్ని చర్చి సెక్రేటరీ దేవయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు దేవాలయానికి చేరుకున్నారు. పిల్లలు, పెద్దవారు మట్టలు చేతపట్టుకొని భక్తి గీతాలు అలపిస్తూ హొసన్నా జయం జయం అంటూ వీధుల్లో తిరిగారు. అనంతరం చర్చిలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. స్థానిక చర్చ్ పాస్టర్ రవి రఘుయేలు వాక్యము బోధిస్తూ యేసు ప్రభువు జేరుసలేం పట్టణంలో ప్రప్రథమంగా ప్రవేశించినపుడు అక్కడి ప్రజలు యేసు ప్రభువును గాడిదపై తీసుకుని వస్తూ పెద్దఎత్తున వివిధ రకాల మట్టలతో (చెట్ల కోమ్మలతో) ఘన స్వాగతం పలికారని దీనినే క్రైస్తవులు మట్టల పండుగగా ఆచరిస్తారని ఈ పండుగను గుడ్ ఫ్రైడేకు ముందు వచ్చే ఆదివారం జరుపుకుంటారని ఈ వారాన్ని పరిశుద్ధ వారంగా పరిగణిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంఘ వైస్ ప్రెసిడెంట్ డి భాస్కర్, ట్రెసరర్ మిట్టపల్లి సంతోష్ కుమార్, అసిస్టంట్ ట్రెసరర్ రాసపల్లి కరుణాకర్, జీ దావీదు, ఊట్ల ప్రవీణ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# మరణంలోనూ వీడని బంధం

### చిన్న వయసులోనే పెద్ద నిర్ణయం

### కుటుంబ సభ్యులను మానసికంగా చంపుతున్న ప్రేమ జంట ఆత్మహత్య వ్యవహారం...



**ప్రజాజ్యోతి ఏప్రిల్ 13(చెన్నూరు)** మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం దేవులవాడ గ్రామానికి చెందిన గాదే సృజన చిన్నతనం నుండి చదువులలో ఫస్ట్ తనకున్న చదువుల పై మమకారంతో తన నాన్న వ్యవసాయం చేసుకుంటూ కూడా తన కూతురు ఉన్నత చదువులు చదువుకోవాలని తాను ఒక ఉన్నతమైన పదవిలో ఉండాలని కోరికతో మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేటలోని ప్రభుత్వ హాస్టల్ తో పాటు ఒక ప్రైవేటు డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ చేయించారు. అదే క్రమంలో అదే కళాశాలలో తనకంటూ ఒక సంవత్సరం సీనియర్ విద్యనభ్యసిస్తున్న విశ్వవర్ధన్ అనే ఒక స్థానిక యువకునితో స్నేహబంధం ఏర్పడింది అధి కాస్త చనువుగా మారి ఇద్దరు కూడా బీసీ వర్గానికి చెందినప్పటికీ కులాలు వేరవడంతో తమ వివాహానికి ఇరుకుటుంబ సభ్యులు అభ్యంతరం చెపుతారు అనే ఉద్దేశంతో స్నేహితుల సహకారంతో ప్రేమ వివాహం చేసుకున్నారు. ఇరు కుటుంబ సభ్యులతో సంబంధం లేకుండా వేరు కాపురాలతో గత ఆరు నెలలుగా వేరు కుటుంబం ఏర్పాటు చేసుకుని ఎంతో అన్యోన్యంగా జీవనం సాగిస్తున్నారు . తన అమ్మానాన్నలను మర్చిపోయి కూడా అవార్డులో జరుగుతున్న దైవ కార్యక్రమాలకు తన భర్తతో సమేతంగా హాజరై వార్డు సభ్యుల మన్ననలు పొంది అందరి నోట చెల్లి అని పిలిపించుకునే ఆ అభాగ్యురాలికి ఏ దేవుడి శాపం తాకిందో ఏమో తెలియదు కానీ అన్యోన్యంగా ఉంటున్న ఆ కుటుంబంలో ఒక్కసారిగా తన భర్త గత నెల నెల 24వ తారీఖు రోజున విష్ణువర్ధన్ రాయపట్నం గోదావరి బ్రిడ్జి వద్ద నుండి గోదావరిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. అతి జీర్ణించుకోలేని తన భార్య తన భర్తకు నిజమైన ఆత్మకు శాంతి జరగాలంటే నేను కూడా ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకుని కుటుంబ సభ్యులను ఎటువంటి అనుమానం రాకుండా అవకాశాన్ని ఎదురు చూసుకుంటూ అభాగ్యురాలు మనసు తన అమ్మానాన్నలతో మమేకంగా ఉంటూ తమ ఇంట్లో ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది 15 రోజులలోనే ఒక ప్రేమ జంట ఆత్మహత్య చేసుకోవడంతో వారి ఫోటోలు సోషల్ మీడియాలో హల్చల్ కావడంతో చూసిన ప్రతి ఒక్కరు కన్నీరు కారుస్తున్నారు

# అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పది

## బెల్లంపల్లి 1 టౌన్ సీఐ దేవయ్య

**బెల్లంపల్లి, ఏప్రిల్ 13(ప్రజాజ్యోతి)** జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ 4 వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బెల్లంపల్లి 1 టౌన్ సి ఐ దేవయ్య హాజరై అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి 1 టౌన్ సీఐ దేవయ్య మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని నాలుగు సంవత్సరాలు గా నిరుపేదలు బాటసారుల ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తూ మరియు ఇతర సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న జనహిత సభ్యులని దాతల ని అభినందించారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని ఆకలి తో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా ఏప్రిల్ 13 వ తేదీ 2021 న ప్రారంబించడం జరిగిందని దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్విరామంగా నిర్వహిస్తున్నామని వివిధ ప్రాంతాల నుండి బెల్లంపల్లి కి వచ్చే ప్రజల ఆకలి తీర్చడం సంతోషకరమని జనహిత అన్నపూర్ణ 4 వ వార్షికోత్సవం సందర్భంగా 330 వ సారి దాత కీ.శే. కట్ల రాజేశ్వరి జ్ఞాపకార్థం వారి కుమారుడు కోడలు కట్ల అశోక్-లావణ్య దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఇప్పటి వరకు అన్నదాతలు, జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాతల సహకారంతో 330 సార్లు సుమారు 22 లక్షల రూపాయల పై వ్యయంతో కొన్ని వేల మంది ఆకలి తీర్చడం సంతోషమని అన్నదాన కార్యక్రమం నిర్విరామంగా కొనసాగించేందుకు సహాయ సహకారాలు అందిస్తున్న జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాతలు, అన్నదాతలు, జనహిత సభ్యులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, శ్రేయోభిలాషులు, ప్రజలు మరియు ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్న మీడియా మిత్రులకి కృతజ్ఞతలు తెలియజేస్తూ బెల్లంపల్లి ప్రజా ప్రతినిధులు అధికారులు జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం నిర్వాహణ మరియు జనహిత సేవా కార్యక్రమాల నిర్వాహణ కొరకు స్థలం కేటాయింపు కొరకు కృషి చేయాలని మీ సహాయ సహకారాలు ఎల్లవేళలా అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి ప్రధాన కార్యదర్శి ఇప్ప రవి, సహాయ కార్యదర్శి పంతంగి సంతోష్, గౌరవ సలహాదారులు సేవారత్న మురుకూరి బాలాజీ, కందుల రాజన్న, సింగతి తిరుమల్ కార్యవర్గ సభ్యులు డోలి సుకుమార్, మేరుగు దేవయ్య,నిచ్చకోల గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.





# సిఎస్ఐ చర్చిలో ఘనంగా మట్టల ఆదివారం పండుగ

**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 13( ప్రజాజ్యోతి):** రామకృష్ణపూర్ పట్టణంలోని చర్చి ఆఫ్ సౌత్ ఇండియా (సిఎస్ఐ) చర్చిలో మట్టల ఆదివారం పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆదివారం ఉదయం క్రైస్తవులంతా దేవాలయానికి తరలివచ్చి ఈ ఆధ్యాత్మిక వేడుకలో భాగస్వాములయ్యారు. పిల్లలు, పెద్దలు మట్టలు (చెట్ల కొమ్మలు) చేతపట్టుకొని, "హొసన్నా జయం జయం" అంటూ భక్తిగీతాలు ఆలపిస్తూ ఊరేగింపుగా వీధుల్లో తిరిగారు. అనంతరం, ప్రెసిబిటర్ ఇంచార్జ్ ఎం జాషువా వాక్య బోధను అందించారు. ఈ సందర్భంగా పాస్టర్ ఎం జాషువా మాట్లాడుతూ, క్రైస్తవులంతా శాంతిదూత ఏసుప్రభువును స్మరించుకోవడం ఆనవాయితీ అని పేర్కొన్నారు. యేసు ప్రభువు జెరూసలేమ్ పట్టణంలో గాడిదపై ప్రవేశించిన సందర్భంలో ప్రజలు చెట్ల మట్టలతో ఘనంగా స్వాగతం పలికిన సంఘటనను గుర్తుచేశారు. అదే స్మరణగా క్రైస్తవులు ప్రతి సంవత్సరం గుడ్ ఫ్రైడేకు ముందు ఆదివారం మట్టల పండుగను జరుపుకుంటారని వివరించారు. ఈ పండుగతో ప్రారంభమయ్యే వారాన్ని పరిశుద్ధ వారంగా భావిస్తామని తెలిపారు. ప్రెసిబేటరీ ఇన్‌చార్జి యం.జాషువా, సెక్రెటరీ దొలకల డెవిడ్, స్టూవర్డ్ కుక్క.దేవానందం, ట్రెజరర్ యం.శరత్ బాబు, అసిస్టెంట్ ట్రేజరర్ బొడ ప్రభు దయాల్, కమిటీ సభ్యులు సంతోష్ కుమార్, వినోద్, కాంతరాజ్, విన్సెంట్ వినేయ్ కుమార్, ఉమెన్స్ ప్రెసిడెంట్ యం.కళవతి జాషువా, ఉమెన్స్ సెక్రెటటరీ సి.హెచ్.ప్రేమలత రవి, సండే స్కూల్ సూపర్నెంట్ దొలకల.ఎస్తేర్ డెవిడ్ తదితరులు పాల్గొన్నారు.




# అంబేద్కర్ జయంతిని వాడవాడలో జరపాలి

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి



**బెల్లంపల్లి, ఏప్రిల్ 13(ప్రజాజ్యోతి)** భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని వాడవాడలో జరపాలి అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి అన్నారు. రేపటి నుండి ఈ నెల 25 వరకు అంబేద్కర్ జయంతి వేడుకలు అన్ని గ్రామాల్లో నిర్వహించాలని అన్నారు. ఈ రోజు జిల్లాలోని అన్ని మండలాల్లో అంబేద్కర్ విగ్రహాల శుద్ధి కార్యక్రమం జరిగింది. నస్పూర్ లో అంబేద్కర్ విగ్రహానికి సిర్పూర్ ఎంఎల్ఏ పాల్వాయి హరీష్ బాబు పాలతో శుద్ధి చేసారు. అనంతరం పాత్రికేయ సమావేశ మందిరంలో బిజెపి నాయకులు, కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఏమాజి మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని రాసిన మహానుభావుడు అన్నారు. ఆయన అన్ని వర్గాల నాయకుడు అని అన్నారు. మహిళల కోసం ప్రత్యేక హక్కులు కల్పించాడని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు రిజర్వేషన్లు కల్పించి వారి పాలిట దేవుడయ్యాడని అన్నారు. కానీ నేటికీ అంబేద్కర్ విగ్రహాల ధ్వంసం, అవమానించడం దుర్మార్గం అన్నారు. కాంగ్రెస్ పాలనలో అంబేద్కర్ ను అవమానించారని, ఆయనకు భారతరత్న కూడా ఇవ్వలేదని తెలిపారు. కానీ ఇప్పుడు జైభీమ్, జై రాజ్యాంగం అని కపట నాటకం ఆడుతున్నారని , కాంగ్రెస్ నైజాన్ని గమనించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం బెల్లంపల్లిలో కూడా పర్యటించాలి

**బెల్లంపల్లి, ఏప్రిల్ 13(ప్రజాజ్యోతి)** బెల్లంపల్లి పట్టణంలోని ఎం సిపిఐయు పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఏంసిపిఐయు పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా కేంద్రానికి విచ్చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క బెల్లంపల్లిలో కూడా పర్యటించాలని బెల్లంపల్లిలో సమస్యలు తాండవిస్తున్నాయని బెల్లంపల్లి గవర్నమెంట్ హాస్పిటల్ పేరుకే పెద్దగా కనబడుతుందని ఎలక్షన్ల ముందు హడావుడిగా 30 పడకల ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా మారుస్తూ బోర్డులు పెట్టారే తప్ప హాస్పిటల్ వల్ల బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి సదుపాయాలు లేకుండా పోయింది బెల్లంపల్లి నియోజకవర్గానికి 7 మండలాలకు పెద్దదిక్కు ఈ యొక్క హాస్పిటల్ ఈ హాస్పిటల్లో వైద్యులు లేక వైద్య పరికరాలు లేక బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని రెక్కడితే గాని డొక్కాడని నిరుపేదలు మాత్రమే ఈ హాస్పటల్ కు వస్తూపోతూ ఉంటారని గవర్నమెంట్ హాస్పిటల్ లో డాక్టర్లు లేక ఏ చిన్న రోగానికైనా మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేస్తున్నారని హాస్పిటల్లో నాణ్యమైన భోజనం అందించడం లేదని, సరైన డాక్టర్లు లేరని అదేవిధంగా బెల్లంపల్లిలో బస్సు డిపో ఏర్పాటు చేయాలని, ఇంజనీరింగ్ కాలేజ్ ఏర్పాటు చేయాలని, బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలో కోట్ల రూపాయలు పెట్టి ఇల్లు కట్టుకున్న కూడా యాజమాన్యపు హక్కు అనేది లేకపోవడం చాలా వింతగా విచిత్రంగా ఉందని అదేవిధంగా బెల్లంపల్లిలో కొంతమందికి మాత్రమే ఇళ్ల పట్టాలు ఇచ్చారని ఇంకొంతమంది డిడి ల పేరిట బ్యాంకులలో 1000 రూపాయల నుండి 40 వేల రూపాయల వరకు డిడి ల రూపంలో బ్యాంకులో కట్టి ఉన్నారని బెల్లంపల్లిలో డీడీలు కట్టిన వారందరికీ ఇళ్ల పట్టాలు ఇవ్వాలని అదేవిధంగా సింగరేణి ఏరియా ఆసుపత్రిని ఇక్కడ నుంచి తరలించే ప్రయత్నాలు చేస్తున్నారని సింగరేణి ఏరియా హాస్పిటల్ ను తరలించే ప్రయత్నాలు మానుకోవాలని సింగరేణి హాస్పిటల్ లో సరైన వైద్యుల్ని నియమించాలని విజ్ఞప్తి చేస్తున్నాం .ఈ కార్యక్రమంలో ఆరెపల్లి రమేష్ ఎంసిపిఐయు పార్టీ పట్టణ కార్యదర్శి ఆరెపల్లి సతీష్ ఎంసిపిఐయు పార్టీ మండల కార్యదర్శి ఎంసిపిఐయు పార్టీ నాయకులు తోగరి రాహుల్ ఆకాష్ తదితరులు పాల్గొనడం జరిగింది.






# జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ వాంకిడి మండల కేంద్రంలో ఘనంగా అభియాన్ యాత్ర

**వాంకిడి, ఏప్రిల్ 13( ప్రజా జ్యోతి )** కొమరం భీమాసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ యాత్ర వాంకిడి మండల కేంద్రం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నుంచి కాంగ్రెస్ మండల కేంద్రం లోనీ గల్లీ గల్లీ తిరుగుతు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ యాత్ర సందర్బంగా మాజీ ఏమ్మెల్యే సక్కువాంకిడి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నారాయణ మునీర్ బాయ్ ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గొప్ప కార్యక్రమం అని, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి ప్రజల వద్దకు వెళ్లి స్వాతంత్ర పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని, అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు అందించిన అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా, అదే విధంగా దేశంలో బిజెపి ప్రభుత్వం ఏ విధంగా రాజ్యాంగాన్ని అవమానిస్తూ కించపరుస్తూ వ్యవస్థలన్నింటిని నిర్వీర్యం చేస్తూ, అప్రజస్వామిక నిర్ణయాలు తీసుకుంటున్న బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించరు ఈ కార్యక్రమం లో టౌన్ అధ్యక్షులు అనిల్ యువజన అధ్యక్షులు దుర్గం ప్రశాంత్, గుర్నూలే మేఘజీ,, దీపక్, హనుమంత్, సంతోష్, వాడై పండు, మొహర్లే తిరుపతి, కొల్లే పత్రు, సెల్వట్కార్ పేంటు, సుజ్జు,మండోకర్ దాదాజీ, జైరాం మరియు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

